వందరోజుల్లో గ్యారంటీలు అమలు



అశ్వాపురం: గ్రామసభలో కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయం



చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: రిజిస్టర్ తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

- ఎమ్మెల్యేలు పాయం, జారె
- ప్రజాపాలనలో దరఖాస్తుల వెల్లువ
- నేటితో ముగియనున్న గ్రామసభలు

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీ పథకాలు వంద రోజుల్లో ప్రభుత్వం అమలుచేస్తుందని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పినపాక, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ అన్నారు. ప్రజాపాలన గ్రామసభలు భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో శుక్రవారం కొనసాగాయి. ఈ మేరకు శనివారంతో ప్రజాపాలన గ్రామసభలు ముగియనున్నాయి.

అశ్వాపురం: అశ్వాపురం గ్రామ పంచాయతీలో ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా 24 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, సర్పంచ్ బానోత్ శారద, మండల ప్రత్యేక అధికారి వీరన్న, తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ వరప్రసాద్, ఏడీఏ తాతారావు, ఏఓ సాయి శంతన్ కుమార్, జిల్లా , మండల కో ఆప్షన్ సభ్యులు షర్ఫియుద్దీన్, ఎస్కే.ఖదీర్, ప్రజా ప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు కఠినంగానే ఉంటాయని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హెచ్చరించారు. మండలంలోని దామరచర్ల గ్రామంలో ప్రజాపాలన గ్రామసభను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను, రిజిస్టర్‌ను పరిశీలించారు. బెండాలపాడు, వెంకటియాతండా, అన్నారంతండాల్లో ఎమ్మెల్యే పర్యటన సాగింది. షల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీఓ రేవతి, సీడీపీఓ నిర్మలాజ్యోతి, నాయకులు భోజ్యానాయక్, కృష్ణారెడ్డి, నల్లమోతు రమణ, సొసైటీ చైర్మెన్ చెవుల చందర్‌రావు, గాదె శివప్రసాద్, కొదుమూరి దయాకర్ రావు, కోటేశ్వరరావు, సంకా శంకర్, బడుగు కృష్ణవేణి, కడియాల పుల్లయ్య, మాజీ సర్పంచ్ రుక్మిణి పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని మర్రిగూడెం పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్, ఎంపీఓ షాబ్నా, సర్పంచ్ బోడా పద్మ, నాయకులు పర్సా వెంకటేశ్వర్లు, వీరబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్డీఓ పరిశీలన..

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల, కొత్తపల్లి, సింగవరం, డబ్ల్యూఎల్ రేగుబల్లి, చిన్ననల్లబల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం ఏడో రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ దరఖాస్తులను అధికారులకు అందచేశారు. ఈ మేరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీఓ మంగీలాల్ పరిశీలించారు. జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మి, మండల ప్రత్యేకాధికారి పరంధామరెడ్డి, టీం లీడర్లు తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ ముత్యాలరావు, ఏఓ నవీన్‌కుమార్, ఎంఈఓ సున్నం సమ్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాము, పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, పంచాయతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని ఊట్లపల్లి, నారాయణపురం, వినాయకపురం, పేరాయిగూడెం , అశ్వారావుపేట గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మీ, సర్పంచ్‌లు సాధు జోత్స్నబాయి, కంగాల పరమేష్, పాడియం సత్యవతి, నార్లపాటి సుమతి, అట్టం రమ్య, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఓ నవీన్, ఏఈ కృష్ణ, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ములకలపల్లి : మండలకేంద్రంతోపాటు జగన్నాథపురం, పలుజీపీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సభల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీఓ శ్రీనుల పర్యవేక్షణలో పలుశాఖల అధికారులు, సిబ్బంది సభలను నిర్వహించారు.



దుమ్ముగూడెం: మాట్లాడుతున్న ఆర్డీఓ మంగీలాల్



అశ్వారావుపేటరూరల్: దరఖాస్తుల స్వీకరణ..



ములకలపల్లిలో..

కార్యకర్తలకు అండగా ఉంటా..



మాట్లాడుతున్న మెచ్చా నాగేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి: బీఆర్‌ఎస్ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ నాయకుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 9న హైదారాబాద్‌లో జరిగే ఖమ్మం పార్లమెంట్ సమీక్ష సమావేశానికి ముఖ్య నాయకులు తరలిరావాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగళ్ల దుర్గాప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. జెడ్పీటీసీ భారత లాలమ్మ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్, వైఎస్ ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, సర్పంచ్ చిరంజీవి పాల్గొన్నారు.

హామీలను తక్షణమే అమలు చేయాలి



మాట్లాడుతున్న పుల్లయ్య

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో రుణాలు మీరు తీసుకోండి, మేము చెల్లిస్తాం, విద్యుత్ బకాయిలను తొందరపడి చెల్లించవద్దని ప్రభుత్వం రాగానే రద్దు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. తక్షణమే రుణాలు, బకాయిలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పిట్టల అర్జున్, బి.చిరంజీవి, మడిపల్లి వెంకటేశ్వర్లు, గంగరాజు, తగరం జగన్నాథం, గోవిందు, మురళీ పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యమకారులు

చంద్రుగొండ : తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావుకు ఉద్యమకారులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ముందుగా చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సాధనకు అనేక ఏళ్లు పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఉద్యమకారులు గాదె లింగయ్య, జాఫర్, రమేష్, శ్రీనివాసరావు, బూర్గు రమేష్, భీముడు, సుంకర రామారావు, ముస్తఫా, అంచ యాకయ్య, దుంప అర్జున్, రాజా పాల్గొన్నారు.

నేడు ప్రజాపాలన

దుమ్ముగూడెం: మండలంలో శనివారం పెద్దబండిరేవు, లక్ష్మీనగరం, మారాయిగూడెం, కాశీనగరం, పెదకమలాపురం పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగనుందని అధికారులు తెలిపారు. నేడు ఆఖరు రోజు కావడంతో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అటెన్షన్ ప్లీజ్

మురుగునీటితో అవస్థలు..



మున్సిపాలిటీ పరిధి మణుగూరు డీఎస్పీ కార్యాలయం ఎదుట చికెన్ మార్కెట్ వెనుక వీధిలో మురికినీటి ప్రవాహంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలు మూసుకుపోవడంతో ఇళ్ల నుండి వచ్చే మురికి నీరు ఎటు వెళ్లే దారి లేక రోడ్ల మీద చేరుతున్నాయి. దీంతో ఆ వీధుల్లో ప్రయాణించే పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మురికినీటితో ప్రజలు కూడా అనారోగ్యాలకు గురవుతున్నారు. రోడ్లపై చేరిన మురికినీరు శుభ్రం చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ప్రాంత వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికినీటి నిల్వను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- మణుగూరు రూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, మణుగూరు
సెల్ నంబర్ : 9849909514

రేపు జిల్లా కమిటీ సమావేశం



మాట్లాడుతున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చర్లలో ఆదివారం జరిగే జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని బీసీ గురుకులం, కేజీబీవీ ఉపాధ్యాయులను ఉద్దేశించి, ఎస్ఎస్ఎం కాంప్లెక్స్‌లో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో దేశ, రాష్ట్ర విద్య, ఉపాధ్యాయుల పరిస్థితులపై చర్చ, విద్యా ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం కార్యాచరణ, నిర్ణయాలు చేయడం తదితర అంశాలపై సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భద్రాచల ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, భద్రాచలం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రమేష్ చందు, ఆశాలత, కోశాధికారి జి. వెంకటేశ్వర్లు, నాయకులు వినయ్, పూర్వ జిల్లా కార్యదర్శి బాలు, భద్రాచలం మండలం కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం



అవగాహన కల్పిస్తున్న సురేష్ కుమార్

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు చెవి, ముక్కు, గొంతు, దంతాల పరిరక్షణపై వైద్యులు చావా యుగంధర్, సురేష్ కుమార్ అవగాహన కల్పించారు. అనంతరం వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు అందించారు. క్లబ్ అధ్యక్షుడు భీమవరపు వెంకటరెడ్డి, హెచ్ఎం రాజా శ్రీనివాస్, ప్రోగ్రాం చైర్మన్ పరిమి సోమశేఖర్, కోశాధికారి భరత్ కుమార్, బిల్లిపెల్లి రంగారెడ్డి, సునీల్ కాంత్, కోణాల జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

ములకలపల్లి : కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు ఆవిష్కరించారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు కరుటూరి కృష్ణ, నాయకులు డాక్టర్ గోపి, గాడి తిరుపతిరెడ్డి, సురభి రాజేశ్, కటికనేని ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా అడుగులు వేయాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై సూరి, జెడ్పీటీసీ శాంత తదితరులు

చర్ల: లక్ష్యం దిశగా అడుగులు వేస్తే విజయాన్ని చేరుకోవడం సునాయాసమవుతుందని ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. మండలంలోని సుబ్బంపేటలో ఏర్పాటు చేసిన చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం వాజేడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంతతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పల్లెల్లో ఉన్న యువతలో అన్ని రకాల క్రీడలు దాగి ఉంటాయని వాటిని వెలికి తీసేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. ఈ పోటీలకు మూడు మండలాల నుంచి 35 జట్లు రాగా తొలి రోజు సుబ్బంపేట – గొల్లగూడెం జట్ల మధ్య పోటీ సాగింది. నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, ఉప సర్పంచ్ శిరిపురపు శివకుమార్, వాసం ముసలయ్య, కురసం రాంబాబు, కనితి లక్ష్మయ్య, సూరయ్య, యువకులు చంటి, శివరాం ప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరికి దైవభక్తి ఉండాలి



ప్రవచనం చేస్తున్న రామానుజ జీయర్ స్వామి

అన్నపురెడ్డిపల్లి: ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. శుక్రవారం అన్నపురెడ్డిపల్లిలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జీయర్ స్వామి వారు భక్తులకు ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, గ్రామస్తులు దోసపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఢిల్లీలో నిర్వహిస్తున్న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.హరీష్ కోరారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలో నూతన జాతీయ విద్యా విధానన్ని వ్యతిరేకిస్తూ స్థానిక కళాశాలలో ప్రచారం నిర్వహించారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వరక అజిత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరీష్ మాట్లాడారు. విద్యార్థులు స్వచ్ఛందంగా పార్లమెంట్ మార్చుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కూడా నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు రాజు, నీలాద్రి, రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

గుట్టుచప్పుడు కాకుండా..

అర్ధరాత్రి అక్రమంగా మట్టి తోలకాలు



మట్టిని ట్రాక్టర్‌లో లోడింగ్ చేస్తున్న జేసీబీ



తవ్వకాలు జరిపిన ప్రాంతం

దమ్మపేట: మండల పరిధిలోని మందలపల్లి గ్రామ శివారులో అక్రమ మట్టి మైనింగ్ గురువారం అర్ధరాత్రి యథేచ్ఛగా జరిగింది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మందలపల్లి గ్రామ శివారులో మైనింగ్ ముఠా మూడు జేసీబీ యంత్రాలు, సుమారు 20 ట్రాక్టర్లతో బాహాటంగా భారీ స్థాయిలో మట్టి తవ్వకాలకు పాల్పడ్డారు. మూడు జేసీబీలతో అక్రమంగా మట్టిని తవ్వి, ట్రాక్టర్లలో బయటకు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామస్తులు, 100కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందించినప్పటికీ, పోలీసు స్టేషన్ అతి దగ్గరలో ఉండి కూడా సంఘటన స్థలానికి చేరుకోవడానికి పోలీసులు తాత్సారం చేశారని, స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులే మైనింగ్ ముఠాకు, ఫిర్యాదు చేసిన సమాచారం అందించి, ఆలస్యంగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు అనే ఆరోపణలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి. పోలీసులు సంఘటనా స్థలానికి ఆలస్యంగా చేరుకోవడం కారణంగానే, జేసీబీ యంత్రాలు, ట్రాక్టర్లతో మైనింగ్ ముఠా పరారయ్యారు అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై ఎస్సై రవికుమార్‌ను వివరణ కోరగా, ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరేసరికి, మైనింగ్‌కు పాల్పడే వ్యక్తులు యంత్రాలతో సహా పరారీలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా తహసీల్దార్‌ను వివరణ కోరగా, అక్రమ మట్టి తవ్వకాల విషయం తన దృష్టికి వచ్చిందని, దీనిపై ఆర్ఐతో విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్లుప్తంగా

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాగసతీష్

భద్రాచలం: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి భద్రాచలం డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగసతీష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్‌లో సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. స్వామి వారి శాలువాతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.

దుప్పట్లు పంపిణీ

చంద్రుగొండ: మండలంలోని మద్దుకూరు గ్రామంలోని జాయ్‌స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఫాస్టర్ కుంజా రామకృష్ణ ఆధ్వర్యంలో దుప్పట్లతోపాటు గ్రామంలోని పాఠశాల పిల్లలకు నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. పాస్టర్లు కిరణ్‌పాల్, ఆర్‌ఆర్ రాజు, యోసురత్నం, లాజరస్, నాయకులు భోజ్యానాయక్, నల్లమోతు రమణ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న మువ్వా విజయబాబు

దమ్మపేట : మండలంలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావుకు హృదయ సంబంధిత ఆపరేషన్ చేయించుకోగా శుక్రవారం మాజీ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు శుక్రవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నాయకులు చిన్నశెట్టి యుగంధర్, మానస నాని, సాయిల నర్సీ, ఆకుల కృష్ణారావు, పైడి సాయి, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీకి శంకుస్థాపన

దమ్మపేట: మండలంలోని గండుగులపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ భవనానికి మంజూరైన ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మామిడి మొక్కను నాటి, నీరు పోశారు. అంగన్వాడీ సిబ్బంది, పిల్లలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఎంపీపీ సోయం ప్రసాద్, ఎంపీడీఓ నాగేశ్వరరావు, నాయకులు చిన్నశెట్టి యుగంధర్, కొయ్యల అచ్యుతరావు, ఎర్రా వసంతరావు, సాయిల నర్సీ, ఆకుల కృష్ణారావు, కొర్సా సాగర్, రాజేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

కాంగ్రెస్ పార్టీకి చెందిన నూతన క్యాలెండర్‌ను, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలసి, పార్టీ శ్రేణుల సమక్షంలో శుక్రవారం ఆవిష్కరించారు. మండలంలోని గండుగులపల్లిలోని నివాసంలో స్థానిక ఎమ్మెల్యే జారేను, మువ్వా విజయబాబు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛంతో అభినందించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో అంబేడ్కర్ యూత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేడ్కర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో మాజీ సర్పంచ్ దానురి అబ్బయ్య వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. మొండికుంటలో ఎంపీటీసీ కమటం నరేష్ ఇంట్లో తేనీటి విందుకు హాజరైన ఎమ్మెల్యే పాయంను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు, నరేష్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీలు బేతం రామకృష్ణ, కమటం నరేష్, గాదె జయ, సర్పంచ్ కాకా అశోక్, టోర్నమెంట్ నిర్వాహకులు, అంబేడ్కర్ యూత్ సభ్యులు, నాయకులు ముత్తి నేని శ్రీనివాసరావు, వేములపల్లి రమేష్, గాదె కేశవరెడ్డి, తూము పెద వీర రాఘవులు, చెన్నయ్య, అవుల రవి, రాగం మల్లయ్య, స్థానికులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి

అశ్వాపురం: గత ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెలు, మేకలు ఇస్తామంటే అప్పులు చేసి వేల రూపాయలు డీడీలు కట్టారని, తక్షణమే వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు శుక్రవారం మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో యాదవ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. నాయకులు తూము పెద వీర రాఘవులు, దేవరపు శ్రీనివాస్, సింగం సత్యనారాయణ, వేల్పుల నారాయణ, పురమ కృష్ణ, గొడుగు వెంకన్న, గోసుల రాములు, ఆవుల రవి తదితరులు పాల్గొన్నారు.